ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -352 పేజీలు - 8 వెల - 03/- గురువారం 9 ఏప్రిల్ 2026

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ విధ్వంసకాండ

## కాల్పుల విరమణ ఉల్లంఘన

**సీజ్‌ఫైర్ ప్రకటించిన కొద్దిసేపటికే**

**లెబనాన్‌పై ఇజ్రాయిల్ విధ్వంసకాండ**

**వందలసంఖ్యలో మృతులు**

**సీరియస్‌గా తీసుకున్న ఇరాన్**

**హార్ముజ్ జలసంధి మళ్లీ మూసివేత**

**కాల్పుల విరమణపై అనిశ్చితి**



**ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్‌ఫైర్‌పై మళ్లీ అనిశ్చితి నెలకొంది. రెండు వారాల పాటు యుద్ధ విరమణకు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ, పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.**మిగతా 2లో...**

# అన్నదాతకు అండ

## రూ.41,533.81 కోట్లు కేటాయింపు

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**

**ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**

**జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం**



**న్యూఢిల్లీఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ **మిగతా 2లో...**

# సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫెల్**



**హైదరాబాద్,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం ఆయనకు శాలువాతో సన్మానించారు.**మిగతా 2లో...**

# అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్

## రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ ప్రతిపాదనలు



**అమరావతి,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం**మిగతా 2లో...**

# రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు


**లక్షల కుటుంబాలకు వరాలు!**

**రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష**

**లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా కీలక నిర్ణయాలు**

**1.37 లక్షల ఎకరాల ఇనాం భూములకు 22ఏ నుంచి విముక్తి**

**2016 ముందునాటి ప్రభుత్వ గృహ పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం**



**అమరావతిఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు భూ సమస్యల నుంచి విముక్తి కల్పిస్తూ, వారి ఆస్తులకు పూర్తి భద్రత కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న అనేక రెవెన్యూ వివాదాలకు చరమగీతం పాడుతూ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక అడుగులు వేసింది. బుధవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో, లక్షలాది కుటుంబాలకు వరంగా మారే కీలక ఆదేశాలు జారీ చేశారు.**మిగతా 2లో...**



# యధాతథంగా కీలక వడ్డీరేట్లు

## ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా

**ముంబై,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో **మిగతా 2లో...**



# కేరళం, అస్సాం, పుదుచ్చేరిల్లో నేడు పోలింగ్

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కేరళం, అస్సాం, పుదుచ్చేరిల్లో గురువారం పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కేరళంలో మొత్తం 140 స్థానాలకు ఎన్నికలను ఒకే దశలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మొత్తం 883 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. **మిగతా 2లో...**

# ఆంధ్రా యూనివర్సిటీది జాతి నిర్మాణంలో కీలక పాత్ర

**: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ఏయూ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు హాజరైన పవన్ కల్యాణ్**

**విశ్వవిద్యాలయ ఘనతను, చారిత్రక ప్రాధాన్యతను కొనియాడిన డిప్యూటీ సీఎం**

**సీఆర్ రెడ్డి, సర్వేపల్లి, సీవీ రామన్ వంటి మహనీయులను స్మరించుకున్న పవన్**



# వచ్చే ఏడాది నా పాదయాత్ర...

## చంద్రబాబుకు సినిమా చూపిస్తాం: జగన్

**దోచుకో.. పంచుకో.. తినుకో సిద్ధాంతంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న జగన్**

**రెండేళ్లలో చంద్రబాబు రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపణ**

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మడిపాటు**



# ఆంధ్రా యూనివర్సిటీది

# జాతి నిర్మాణంలో కీలక పాత్ర

**విశాఖ ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) కేవలం ఒక విద్యా ప్రాంగణం కాదని, వ్యక్తిత్వంతో, విలువలతో జాతి నిర్మాణంలో భాగస్వామిగా నిలిచిన భారతీయ వారసత్వ సంపదకు ప్రతీక అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఏయూ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'మెగా కల్చరల్ ఫెస్ట్ 2026'లో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఘనతను స్మరించుకున్నారు.



ఈరోజు ఆంధ్రా యూనివర్సిటీ ఈ స్థాయిలో ఉందంటే, ఎందరో విద్యార్థులు ఇక్కడ విద్యను పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరడమే నిదర్శనమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి పునాదులు వేసిన మహనీయుడు డాక్టర్ సీఆర్ రెడ్డికి, ఆయన ఆశయానికి అండగా నిలిచిన మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు, రామన్ ఎఫెక్ట్‌తో నోబెల్ బహుమతి సాధించిన సర్ సీవీ రామన్‌కు మనస్ఫూర్తిగా ప్రణామాలు అర్పిస్తున్నట్లు తెలిపారు.

1926లో ఉన్నత విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో మేధస్సు, సంస్కృతి, జాతి నిర్మాణం అనే మూడు మూల స్తంభాలపై ఏయూని స్థాపించారని గుర్తుచేశారు. ఇక్కడ చదువుకున్న వారు కేవలం ఉద్యోగాలు వెతుక్కోకుండా, వివిధ రంగాలలో సమాజాన్ని ముందుకు నడిపించే నాయకులుగా, మేధావులుగా, వ్యవస్థలలో మార్పు తెచ్చే శక్తిగా నిలిచారని ప్రశంసించారు. ప్రస్తుత విద్యార్థులు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.

తనకు అత్యంత ఆప్తుడైన ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇదే ఆంధ్రా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎమ్మెస్సీ చేసి గోల్డ్ మెడలిస్ట్ అయ్యారని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. ఆయన ద్వారానే ఇక్కడి ప్రొఫెసర్ల ప్రతిభ, వర్సిటీ గొప్పదనం గురించి తనకు తెలిసిందని, ఇంతటి గొప్ప విశ్వవిద్యాలయానికి అతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

"నేను చాలా తక్కువ మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. కానీ ఎంత మౌనంగా ఉండాలనుకున్నా, జీవితం నన్ను కోట్లాది మంది మధ్య మాట్లాడేలా చేసింది" అంటూ ప్రసంగించారు. ప్రపంచంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఉన్నా, తరతరాలకు ప్రత్యేకమైన జ్ఞానాన్ని అందిస్తూ ఉన్నత స్థానంలో నిలిచిన వాటిలో ఏయూ ఒకటని కొనియాడారు.

# రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు

**మొదటి పేజీ తరువాయి**

### రీసర్వే 2.0కు పక్కా ప్రణాళిక

గత ప్రభుత్వ హయాంలోని రీసర్వే అస్తవ్యస్తంగా మారిందని, దానిని సరిదిద్దేందుకు 'రీసర్వే 2.0'ను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, రాష్ట్రంలోని 1.12 కోట్ల మంది రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించారు.

ఇప్పటివరకు సర్వే పూర్తయిన 6,976 గ్రామాల్లో 5,717 గ్రామాలకు సంబంధించి 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మిగిలిన 1,259 గ్రామాల్లోని 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి అందించాలని సీఎం ఆదేశించారు. ఆ తర్వాత వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని గట్టిగా సూచించారు.

### ఇనాం భూములకు విముక్తి

రాష్ట్రంలో ఏళ్ల తరబడి సంక్లిష్టంగా మారిన ఇనాం భూముల సమస్యకు చంద్రబాబు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను నిషేధిత ఆస్తుల జాబితా (22ఏ) నుంచి తొలగిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు ఇతర సర్వీస్ ఇనాంల పరిధిలోని మరో లక్ష



ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించేందుకు వీలుగా కొత్త చట్టం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

2019లో టీడీపీ ప్రభుత్వం దీనిపై ఆర్డినెన్స్ తీసుకొచ్చినా, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో లక్షలాది కుటుంబాలు నష్టపోయాయని, వారికి న్యాయం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

### 75 లక్షల కుటుంబాలకు ఆస్తి హక్కు

పేద, మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట కల్పిస్తూ ముఖ్యమంత్రి మరో కీలక నిర్ణయం ప్రకటించారు. 2016కు ముందు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల్లో ఇంటి పట్టా పొందిన సుమారు 75 లక్షల కుటుంబాలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు.

ఈ నిర్ణయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను అమ్ముకునేందుకు, బహుమతిగా ఇచ్చేందుకు లేదా రుణాలు పొందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇది లక్షలాది పేద కుటుంబాలకు నిజమైన ఆస్తిగా మారనుంది. అలాగే, రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ కింద ఉన్న 13.59 లక్షల ఎకరాల్లో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాలకు త్వరలో పూర్తి హక్కులు కల్పించనున్నారు.

### భూ రికార్డులకు బ్లాక్‌చెయిన్ భద్రత

ప్రజల ఆస్తులకు పటిష్టమైన రక్షణ కల్పించేందుకు సాంకేతికతను వినియోగించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ రికార్డును డిజిటలైజ్ చేసి, భూ యజమాని మొబైల్‌కు సాఫ్ట్ కాపీ పంపాలని ఆదేశించారు. ఈ-కేవైసీ పూర్తి చేసిన తర్వాత రికార్డులను బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రపరచాలని సూచించారు. దీనివల్ల యజమాని ఆధార్, ఈ-కేవైసీతో తమ రికార్డులను లాక్ చేసుకోవచ్చు. యజమానికి తెలియకుండా భూ లావాదేవీలు జరగకుండా ఇది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణ ఉల్లంఘన

**మొదటి పేజీ తరువాయి**

తాజాగా బుధవారం లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు తీవ్రతరం చేసింది. భారీ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుపడింది. వందల సంఖ్యలో ప్రాణనష్టం సంభవించింది. క్షతగాత్రులను తరలించటానికి ఆస్పత్రులు కూడా సరిపోవటంలేదని వైద్యవర్గాలు తెలిపాయి. ఈ దుశ్చర్యను సీరియస్‌గా తీసుకున్న ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్టు ప్రకటించింది. ఐతే పాకిస్తాన్‌లో జరగనున్న చర్చలకు అమెరికా తరఫున ఆ దేశ ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ హాజరవుతారని వైట్‌హౌస్ ప్రకటించింది. లెబనాన్‌లో హిజ్బుల్లాతో పాటు అమాయక ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న విధ్వంసకాండపై ఇరాన్‌ను తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సీజ్‌ఫైర్ ఒప్పందం మంగళవారం నుంచి ప్రారంభమైనప్పటికీ, అది అన్ని ప్రాంతాలకు వర్తించదని ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఈ ఒప్పందంలో లెబనాన్ భాగం కాదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ ప్రకటన చేసిన స్వల్ప వ్యవధిలోనే ఇజ్రాయిల్ దళాలు లెబనాన్‌పై భారీ విధ్వంసకాండకు తెగబడ్డాయి. దీంతో ఇరాన్ కూడా హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్టు ప్రకటించింది. ఓవైపు సీజ్‌ఫైర్ అంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నెతన్యాహును కట్టడి చేయటంలో విఫలమయ్యారు. దీంతో యుద్ధ పరిస్థితులు మళ్లీ మొదటికే వస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో పీస్ ఆఫ్ బోర్డు ఏర్పాటు చేశాక కూడా నెతన్యాహు గాజాపై విరుచుకుపడుతున్న విషయం విదితమే. అదే తరహాలో లెబనాన్‌పై కూడా విధ్వంసానికి తెగబడుతున్నారు. ఈ చర్యలు మరోవైపు పాకిస్తాన్‌లో జరగనున్న చర్చలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉపశమనం పొందిన మధ్యప్రాచ్యం మళ్లీ నెత్తుటేరుల వైపు పయనిస్తుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### మధ్యప్రాచ్యంలో సువర్ణాధ్యాయం : ట్రంప్

ఇదిలావుండగా కాల్పుల విరమణపై ట్రంప్ ఓ ప్రకటన చేశారు. 'ఇరాన్‌ను ధ్వంసం చేసేందుకు దళాలను పంపాలని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. అయితే హోర్ముజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా, తక్షణమే స్వయంగా తెరిచినప్పుడే మా దాడులు ఆగిపోతాయి. ఇది ప్రపంచ శాంతికి గొప్ప రోజు. హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ అంగీకరించింది. ఆ జలసంధిలో నౌకల రవాణాను సులభతరం చేయడానికి అమెరికా సాయపడుతుంది. యుద్ధం ఆగిపోవాలని యావత్ ప్రపంచం కోరుకుంది. కాల్పుల విరమణ కోసం పెట్టిన రెండు వారాల గడువు ఇరాన్‌తో శాశ్వత ఒప్పందానికి, పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఆ ప్రాంతంలో ఇక సువర్ణాధ్యాయం ప్రారంభం కాబోతోంది.

సానుకూల చర్యలతో వాణిజ్య పరంగా ముందడుగు వేయడానికి ఇరాన్‌కు ఇది మంచి అవకాశం. ఇరాన్ తన పునర్నిర్మాణ పనులను మొదలు పెట్టవచ్చు. ఈ విషయంలో మేము తప్పకుండా సాయం చేస్తాం. అమెరికా లాగానే ఇరాన్‌కూ మంచి రోజులు రాబోతున్నాయి' అని ట్రంప్ వివరించారు. కాల్పుల విరమణకు ఇరాన్‌ను అంగీకరింపజేయడంలో చైనా పాత్ర ఏమైనా ఉన్నదా అని పాత్రికేయులు ప్రశ్నించగా 'ఆ విషయాన్ని నేనూ విన్నాను. చైనా ప్రమేయం ఉండవచ్చునని అనుకుంటున్నాను' అని చెప్పారు. వచ్చే నెలలో ట్రంప్ చైనాలో పర్యటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా ట్రంప్, శక్తివంతమైన అమెరికా సైన్యం కారణంగానే హోర్మూజ్‌ను తిరిగి తెరిచేందుకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా చెప్పుకుంటోంది.

### ఒప్పందానికి ఓకే కానీ..: ఇజ్రాయిల్

రెండు వారాల పాటు కాల్పులకు స్వస్తి చెప్పేందుకు ఇజ్రాయిల్ కూడా అంగీకరించింది. అయితే ఈ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని తేల్చి చెప్పింది. హెజ్బొల్లాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ తాజాగా దక్షిణ లెబనాన్‌పై దాడులు చేసింది. ఇరాన్ ప్రతిపాదించిన పది సూత్రాలలో లెబనాన్‌పై దాడుల నిలిపివేత అంశం కూడా ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెత న్యాహూ కార్యాలయం స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ట్రంప్ నిర్ణయానికి మద్దతు ఇస్తున్నాం. ఇరాన్ నుంచి ప్రపం చానికి ప్రమాదం ఏర్పడకుండా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను సమర్థిస్తున్నాం. ఇరాన్‌తో చర్చలు జరగబోతున్నాయి. ఆ చర్చల సందర్భంగా అమెరికా, ఇజ్రాయిల్, వాటి మిత్ర దేశాల లక్ష్యాలను సాధించేందుకు కట్టుబడి ఉంటానని అగ్రరాజ్యం హామీ ఇచ్చింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదు' అని ఆ ప్రకటన తెలియజేసింది.

### ఆగని దాడులు

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించినప్పటికీ గల్ఫ్‌లోని సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్‌లలో క్షిపణి అలర్ట్స్ జారీ చేశారు. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను అడ్డుకున్నామని ఆయా దేశాలు తెలియజేశాయి. లావన్ దీవిలో ఉన్న చమురు రిఫైనరీపై బుధవారం ఉదయం 10 గంటలకు దాడి జరిగిందని ఇరాన్ తెలిపింది. అయితే ఈ దాడిలో ఎవరూ గాయపడలేదు.

### నౌకలపై రవాణా పన్ను

హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణించే నౌకలపై ఇరాన్, ఒమన్ దేశాలు రవాణా పన్ను విధిస్తాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో ఈ నిబంధనను చేర్చారు. 34కిలోమీటర్ల వెడల్పున్న హోర్ముజ్ జలసంధి ఒమన్, ఇరాన్ ప్రాదేశిక జలాల పరిధిలో ఉంది. దీనిని అంతర్జాతీయ జలమార్గంగా పరిగణిస్తారు. ఇప్పటి వరకూ ఈ మార్గంలో నౌకాయానంపై ఏ దేశమూ టోల్ విధించలేదు. రవాణా పన్ను వసూలు ద్వారా సమకూరే సొమ్మును యుద్ధానంతర ఇరాన్ పునర్నిర్మాణానికి వినియోగిస్తామని అధికారులు తెలిపారు. అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా ఇరాన్ రక్షణ, పరిపాలన, పౌర మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. నౌక రకాన్ని బట్టి పన్నును నిర్ణయిస్తారని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. అయితే చమురు రవాణా నౌకలపై పన్ను విధించడాన్ని యూఏఈ, ఖతార్ సహా గల్ఫ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

**యుద్ధం ముగిసిపోలేదు..మా వేళ్లు ట్రిగ్గర్ పైనే : మొజ్తాబా**

కాల్పుల విరమణపై ఒప్పందం కుదిరిన నేపథ్యంలో దాడులను ఆపేయాలని ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా మొజ్తాబా ఖమేనీ తన దళాలకు ఆదేశాలు జారీ చేశారు. అయితే యుద్ధం పూర్తిగా ముగిసిపోలేదని, కాబట్టి అందరూ అప్రమత్తం గా ఉండాలని సూచించారు. మొజ్తాబా ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో చదివి వినిపించారు. 'సుప్రీం నేత ఆదేశా లను అన్ని సైనిక విభాగాలు పాటించాయి. దాడులు నిలిపివే శాయి. కాల్పు ల విరమణ అంటే యుద్ధం ఆగిపోయినట్టు కాదు. మా వేళ్లు ఇంకా ట్రిగ్గర్ పైనే ఉన్నాయి. శత్రువులు మళ్లీ దురాక్ర మణకు పాల్పడితే తగిన విధంగా బదులిస్తాం' అని ఇరాన్ టీవీ తెలిపింది. కాగా తాను సూచించిన పదిహేను సూత్రాల ప్రతిపాదనపై చర్చించాలంటూ అమెరికా చేసిన అభ్యర్థనను పరిశీలించేందుకు ఇరాన్ అంగీకరించింది. సాంకేతిక పరిమితుల పరిశీలన, ఇరాన్ సాయుధ దళాలతో సమన్వయం ద్వారా హోర్ముజ్‌లో నౌకలు సురక్షితంగా ప్రయాణించడం సాధ్యమేనని తెలిపింది. ఈ ఒప్పందం టెహ్రాన్ విజయమేనని చెప్పింది.

# వచ్చే ఏడాది నా పాదయాత్ర...

## చంద్రబాబుకు సినిమా చూపిస్తాం: జగన్

**అమరావతిఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

కూటమి ప్రభుత్వం "దోచుకో.. పంచుకో.. తినుకో.." అనే సిద్ధాంతంతో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్రబాబు పాలనా తీరును ఎండగట్టారు.

వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.ష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యమని జగన్ ఆరోపించారు. కేవలం కాంట్రాక్టుల ద్వారా కమీషన్లు దండుకోవడానికే అమరావతిని తెరపైకి తెచ్చారని, ఇది ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. రాజధానికి సంబంధించి ఆయన రెండు ప్లాన్లను సూచించారు.

విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా ఉంచడాన్ని మంచి ఆప్షన్ గా చెప్పారు. ఒకవేళ వికేంద్రీకరణ వద్దనుకుంటే... మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కిలోమీటర్ల కారిడార్‌ను (మావిగన్) రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు.క్షల కోట్లు ఖర్చు చేసే బదులు, అందులో కేవలం 10 శాతం పెడితే 'మావిగన్' ప్రాంతంలో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించవచ్చని జగన్ వివరించారు. హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో చదరపు అడుగు ధర రూ. 4,500 ఉంటే, అమరావతిలో రూ. 14,000 కట్టబెడుతున్నారని, ఇది అతిపెద్ద దోపిడీ అని ఆయన ధ్వజమెత్తారు. అభివృద్ధి కేవలం ఒకే చోట కేంద్రీకృతం కాకూడదని, అమరావతి వెనుక ఉన్నది కేవలం సంపన్నుల ప్రయోజనాలేనని జగన్ తన కేడర్‌కు వివరించారు.

# యథాతథంగా కీలక వడ్డీరేట్లు

**మొదటి పేజీ తరువాయి**

ఎలాంటి మార్పూ లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు

ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

# అన్నదాతకు అండ

మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷ూజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ ర్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్

**మొదటి పేజీ తరువాయి**

కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ÷ల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన్న ÷ల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు. అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించారు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.

# సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**మొదటి పేజీ తరువాయి**



అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# కేరళం, అస్సాం, పుదుచ్చేరిల్లో నేడు పోలింగ్

**మొదటి పేజీ తరువాయి**

2.71 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్‌కు అనుమతిస్తారు. ఇక్కడ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు తలపడుతున్నాయి. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో 30 స్థానాలకు గురువారం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇక్కడ 9 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఈశాన్య రాష్ట్రం అస్సాంలో 126 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. 2.4 కోట్లకు పైగా ఓటర్లు బిజెపి ప్రభుత్వ భవిష్యత్‌ను నిర్ణయించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే అస్సాంలో ఓటింగ్‌కు అనుమతించనున్నారు. ఈ మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న వెల్లడిస్తారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

గురువారం 9 ఏప్రిల్ 2026

# హెల్మెట్ ప్రాణరక్షకమే

## రోడ్డు భద్రత అందరి బాధ్యత : ఎస్పీ విక్రాంత్ పాటిల్

### యముడి వేషధారణతో వినూత్న అవగాహన ర్యాలీ హెల్మెట్ లేని వాహనదారులకు ఉచిత పంపిణీ




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 8)**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం జరిమానా కోసం కాదు, ప్రాణ రక్షణ కోసం తప్పనిసరి అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు.అంతర్జాతీయ న్యూరోసర్జన్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ హాస్పిటల్స్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు. యముడి వేషధారణతో నిర్వహించిన ఈ వినూత్న ర్యాలీ రాజ్ విహార్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది.ఎఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న వాహనాల సంఖ్య దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు.కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఎస్పీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనం నడిపే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు.
ఈ సందర్భంగా న్యూరోసర్జన్ డా. సుమంత్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు అవుతాయని, అవి మెదడు మరియు వెన్నెముకపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో శాశ్వత వికలాంగత లేదా మరణం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హెల్మెట్ వినియోగం ద్వారా ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు.
ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించడం, అవసరమైతే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం వంటి ప్రాథమిక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.
రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కిమ్స్ కర్నూలు ఏవీపీ డా. ఆదిత్య, న్యూరోసర్జరీ విభాగం వైద్యులు, మార్కెటింగ్ జీఎం ఆనంద్, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐ పదోన్నతి ఎంపిక పరీక్షలు నిర్వహణ

### కర్నూలులో ఐజీ స్థాయి అధికారుల పరిశీలన

### రాయలసీమ జోన్‌కు చెందిన 72 మంది ఎఎస్సైలు పాల్గొన్నారు - డ్రిల్, ఆయుధాలు, నేరస్థల పరిశీలనపై పరీక్షలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 8)**
కర్నూలు మండలం దిన్నదేవరపాడు సమీపంలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో కొనసాగుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పదోన్నతి ఎంపిక పరీక్షలను బుధవారం ఉన్నతాధికారులు పరిశీలించారు.
ఐజీ / అనంతపురం రేంజ్ ఇన్‌చార్జి డీఐజీ డాక్టర్ షెముషి ఐపీఎస్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపీఎస్ పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు.
రాయలసీమ జోన్ పరిధిలోని మొత్తం 72 మంది ఎఎస్సైలు ఈ ఎస్ఐ పదోన్నతి ఎంపిక పరీక్షల్లో పాల్గొన్నారు. బుధవారం ఔట్‌డోర్ పరీక్షలు నిర్వహించగా, డ్రిల్, ఆయుధాలపై పరిజ్ఞానం, నేరస్థల పరిశీలన, మౌఖిక పరీక్ష (ఓరల్ టెస్ట్) వంటి అంశాలపై అభ్యర్థులను పరీక్షించారు. మంగళవారం ఇండోర్ పరీక్షలు నిర్వహించారు.పరీక్షల నిర్వహణకు జిల్లా పోలీసు శిక్షణా



కేంద్రం ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా, వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో భద్రతా మరియు నిర్వహణ ఏర్పాట్లు చేపట్టారు.ఈ ఎంపిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ / డిటిసి



ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా, డిటిసి డిఎస్పీ / వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, డిఎస్పీలు శ్రీనివాసులు, కరీం, సూర్యనారాయణ రెడ్డి, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందిని, డీఐజీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం

### టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

### పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం

### మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్

**అమరావతి,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**
కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే
మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ




సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.




# వడియారాజుల సంఘం ఆధ్వర్యంలో, ఇంద్ర కి ఘనంగా సన్మానం



**గుత్తి ఏప్రిల్ 08: (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జేఎన్టీయూలో జరిగిన 15 స్నాత కోత్సవశీ సందర్భంగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 6 బంగారు పథకాలు సాధించిన మా వడ్డెర ముద్దు బిడ్డ వడ్డే ఇంద్ర ను గుంతకల్ పట్టణంలో వారి స్వగృహంలో బుధవారం సూర్య వంశ వడియారాజులు సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా వడ్డెయారాజుల సంఘం ఆద్యక్షులు పీట్ల చిరంజీవి, మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చిరంజీవి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఆద్యక్షులు తిరుపతయ్య, గౌరవ అధ్యక్షులు, వి . హనుమంతు, మాజీ సర్పంచ్ ధర్మపురం చంద్ర , మునేష్,గౌరవ అధ్యక్షులు,పి .వెంకటరాముడు,ఓసీసీఐ ఏపీ స్టేట్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ బత్తల మారుతి ప్రసాద్, నాగశముద్రం రాజు, ఎల్ఐసి సుంకన్న, పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

### ఎస్సై సి. వెంకట నరసింహులు



**చిప్పగిరి, ఏప్రిల్,08,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి ప్రధాన రహదారిపై బుధవారం చిప్పగిరి ఎస్సై సి. వెంకట నరసింహులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అరికట్టడానికి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్లు ప్రమాదాలకు కారణం కావద్దని, రోడ్డు ప్రమాదాలు కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితులను గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12, 2026 ఆదివారం ఆదర్శ పాఠశాల 6 తరగతి ప్రవేశ పరీక్ష

**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో మోడల్ ప్రిన్సిపల్ తెలిపిన వివరాలు తల్లి తండ్రులకు మరి విద్యార్థులకు తెలియ చేయడం ఏమనగా ఏప్రిల్ 12 ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంట ల వరకు 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఏ పి మోడల్ స్కూల్, ఓర్వకల్లు లో జరుగును. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కచ్చితంగా https://cce.ap.gov.in/ లేదా https://apms.apcf-ss.in/ StudentLogin.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ మరి బ్లూ/ బ్లాక్ పెన్ మరి పరీక్ష ప్యాడ్ తో ఉదయం 9 గంటలకు పాఠశాల కు




చేరుకోవాలి. ఒకవేళ డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో విద్యార్థి ఫోటో లేకుంటే వారి తల్లిదండ్రులు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు పాఠశాలకు తీసుక రావాలి. ప్రిన్సిపాల్ అటెస్టేషన్ తో విద్యార్థి పరీక్ష రాయవచ్చు.ప్రిన్సిపాల్ & ఉపాధ్యాయ సిబ్బంది ఏ పి ఎం ఎస్, ఓర్వకల్లు

# మహిళలను కించపరిచిన రాధాకృష్ణ వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం



**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**బుధవారం రోజుకల్లూరు అర్బన్ పరిధిలో ఉన్న మాంటేశ్వరి (ఇండస్)స్కూల్ సమీపంలో ఉన్న ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చెత్త పలుకు పై వైఎస్ఆర్సిపి నేతలు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళల మనోభావాలు దెబ్బతీసేలా, అసభ్య రీతిలో మహిళలను కించపరిచేలా, సభ్య సమాజం తలదించుకునేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రసారం చేసిన కథనాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కల్లూరు అర్బన్ పరిధిలో ఉన్న ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాధాకృష్ణ ఖబడ్దార్. ఒళ్ళు దగ్గర పెట్టుకుని రాతలు రాయాలని హెచ్చరించారు.. రాధాకృష్ణది జర్నలిజం కాదని, ముమ్మాటికి బ్రోకరిజం అని నినాదాలు చేశారు.ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలను మంటల్లో వేసి తగలబెట్టారు.రాధాకృష్ణ చిత్రాలతో ఉన్న ప్లకార్డులకు నిప్పు పెట్టారు.ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కల్లూరు మండల నాయకులు, వైయస్సార్సీపీ మాజీ కార్పొరేటర్లు, మహిళా నేతలు,అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగ జాతరలో అన్నదాన శిబిరం






**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్** అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి పట్టణానికి చెందిన భోజనాల రెడ్డి ప్రసాద్ ప్రతి ఏటా చౌడేపల్లి గంగ జాతర సందర్భంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, లక్ష్మీపతి రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. చౌడేపల్లి గంగ జాతరలో ప్రతి ఏటా భోజనాల రెడ్డి ప్రసాద్ జాతరకు వచ్చే భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. యువత ఇలాంటి సేవలు చేసి సమాజ హితం కోరాలని ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు హరి రాయల్ ,కార్తీక్, చందు, మహేష్ , కిషోర్ సాగిరాజు,ఉమాపతి, హరీష్ , పెద్ద సంఖ్యలో యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా గంగ జాతర

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**



మండల కేంద్రమైన చౌడేపల్లిలో గంగజాతలను ఘనంగా నిర్వహించారు. రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగల నిర్వహించారు కుమ్మర వీధి నుంచి కళ్యాణ గంగమ్మ ఆలయం వద్ద అమ్మవారిని తీర్చిదిద్దారు అనంతరం పట్టణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు నడివీధిలో అమ్మవారిని నెలకొల్పి విశేష పూజలు నిర్వహించారు. రాత్రంతా మహిళలు జాగారం నుండి పట్టణానికి నలుధిక్కుల గల గ్రామదేవతలను పిండి దీపాలతో ఆరాధించారు అంతేకాకుండా గెరిగల మహోత్సవం జరిగింది. అమ్మవారిని ప్రముఖులు దర్శించుకున్నారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి జనసేన నియోజకవర్గం కోలా సోమశేఖర్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, మాదిరాజు లక్ష్మీపతి రాజులు అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగ జాతర నిర్వాహకులు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు కాగా గంగ జాతర సందర్భంగా పట్టణంలో నిర్మిట్లు వెళితే విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు అక్కడక్కడ వివిధ దేవతలకు చెందిన విగ్రహాలను విద్యుత్ దీపాలతో తయారు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై చిన్న రెడ్డప్ప ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వాహన ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు. నిర్వాహకులు పలుచోట్ల చలువ పందిల్లు ఏర్పాటు చేశారు.

## ఓర్వకల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో జలధార జలహారతి పై మండల స్థాయి సమీక్ష సమావేశం



**ఓర్వకల్ ప్రతినిధి, ఏప్రిల్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జలధారజలహారతి కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామాల్లోని నీటి వనరులను పూడికతీత చేసి వర్షాకాలంలో నీటి నిల్వలు పెంచాలని నిర్ణయించారు. తాగునీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వివాహాని కీ హాజరైన బుగ్గన అర్జున్ రెడ్డి



**బేతంచెర్ల ప్రతినిధి, ఎప్రిల్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బేతంచెర్ల పట్టణానికి చెందిన మల్లు వెంకట సుబ్బారెడ్డి కుమార్తె హర్షిత రెడ్డి & సాయి వర్ధన్ రెడ్డి వీరి వివాహం కర్నూలు పట్టణం లో G. R.C. కన్వెన్షన్ లో బుధవారం రోజున జరిగినది ఈ వివాహాలకు హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు ,బుగ్గన అర్జున్ రెడ్డి హాజరై నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. బుగ్గన అర్జున్ రెడ్డి తోపాటు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బుగ్గన బలరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, మర్రికుంట మురళీధర్ రెడ్డి కౌన్సిలర్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు బుసిరెడ్డి వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# ట్రాన్స్ఫార్మర్ వైర్ల దొంగకు 3 ఏళ్ల జైలు

### రూ.10 వేల జరిమానా విధించిన కోర్టు

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 08, ఉమ్మడి అనంతపురం జిల్లా**

రైతుల పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్ వైర్ల దొంగతనాలకు పాల్పడిన నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మూడు కేసుల్లో నిందితుడు చాకలి రాఘవేంద్రకు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ అనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సి. సత్యవాణి తీర్పు వెలువరించారు.రైతుల వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లలో రాగి, అల్యూమినియం, కేబుల్ వైర్లను దొంగతనం చేసినట్లు రాఘవేంద్రపై కేసులు నమోదయ్యాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ ఎస్డీపీవో వెంకటేష్ పర్యవేక్షణలో సీసీఎస్ సీఐలు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, రూరల్ సీఐ ఎన్. శేఖర్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడిని పట్టుకున్నారు.క్రైమ్ నంబర్ 79/2024 కేసులో భాగంగా 2024 డిసెంబర్ 19న కక్కలపల్లి కాలనీ టమోటా మార్కెట్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా, జిల్లాలో నమోదైన 33 విద్యుత్ దొంగతనాల కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకున్నారు. దీంతో నిందితుల వద్ద నుంచి సుమారు 430 కిలోల రాగి వైర్లు, 160 కిలోల అల్యూమినియం వైర్లు స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఏఎస్ఐ జి. విజయ్ కుమార్ కేసు నమోదు చేయగా, సీఐ ఎన్. శేఖర్ వేగంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేపాక్షి నాయుడు సమర్థంగా వాదనలు వినిపించారు. మొత్తం 6 మంది సాక్షుల వాంగ్మూలాలతో నేరం రుజువు కావడంతో నిందితుడికి కోర్టు శిక్ష విధించబడింది. సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచడంలో కోర్టు లైజన్ ఆఫీసర్ వై. మారెన్న ఏఎస్ఐ, సిబ్బంది ఎన్. రజాక్, ఏఎస్ఐ ఎస్. సునీల్ కుమార్, కానిస్టేబుళ్లు బి. రామమోహన్, బి. రాజేశ్వర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పెద్దకొండ మర్రి గ్రామపంచాయతీ పరిధిలోని పెదకొండ మర్రి గ్రామంలో స్టైల్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు తన అభిమాన నటుడి పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు.

ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న నరేష్, అల్లు అర్జున్‌పై ఉన్న అభిమానంతో ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటూ వస్తున్నాడు. ఈ సందర్భంగా గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి గ్రామస్థులకు పంచిపెట్టాడు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.




తన సొంత కష్టంతో నిర్మించుకున్న ఇంటి పైభాగంలో అల్లు అర్జున్ సిగ్నేచర్ గుర్తును ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. దీనిని చూసిన గ్రామస్థులు నరేష్ అభిమానాన్ని అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, గత 7-8 సంవత్సరాలుగా తన అభిమాన హీరో జన్మదినాన్ని జరుపుకుంటున్నానని తెలిపారు. "అల్లు అర్జున్ అంటే నాకు ఎంతో ఇష్టం. ఆయనపై ఉన్న ప్రేమతోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. నా చిన్న కోరిక ఏమిటంటే, ఒకసారి ఆయనతో కలిసి ఫోటో దిగాలని ఉంది" అని తన మనసులోని ఆకాంక్షను వ్యక్తం చేశాడు. మారుమూల గ్రామంలో ఉన్న తనలాంటి అభిమానులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతూ, అల్లు అర్జున్‌ను ఒకసారి కలవాలని ఆశిస్తున్నానని నరేష్ తెలిపాడు. గ్రామస్థులు మాట్లాడుతూ, నరేష్ ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని, యువతలో అభిమానం మరియు ఉత్సాహానికి ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఫ్యాప్టో మలిదశ పోరాటం

## : ఏప్రిల్ 9న స్పాట్ కేంద్రంలో భారీ నిరసనకు పిలుపు

### ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కర్నూలులో ఉదయం 8:30 గంటలకు కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 8)**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఫ్యాప్టో) మలిదశ పోరాటంలో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి కర్నూలు నగరంలో గురువారం (ఏప్రిల్ 9, 2026) నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఫ్యాప్టో నేతలు తెలిపారు. నగరంలోని ఎ.క్యాంప్ ప్రాంతంలోని మాంటిస్సోరి పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి స్పాట్ కేంద్రం వద్ద ఉదయం 8:30 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ నిరసనలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం. మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ జనరల్ జి. భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి రాష్ట్ర ఫ్యాప్టో కో-ఛైర్మన్ కె. ప్రకాశ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. హృదయ రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ 12వ పీఆర్సీ కమిషన్ నియామకం జరగకపోవడం, ఇంటిరిమ్ రిలీఫ్ (ఐఆర్) ప్రకటించకపోవడం, పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌పై నిర్లక్ష్యం చూపడం వంటి




అంశాలపై ఫ్యాప్టో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే కర్నూలు జిల్లాలో గత స్పాట్ డ్యూటీలు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇప్పటికీ రెమ్యూనరేషన్, టీఏ, డీఏ బకాయిలు చెల్లించలేదని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో మొత్తం 18 డిమాండ్ల సాధన కోసం ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు:

12వ పీఆర్సీ కమిషన్ నియామకం
30% ఐఆర్ ప్రకటించడం
కారుణ్య నియామకాల అమలు
పెండింగ్ బకాయిల చెల్లింపుకు రోడ్‌మ్యాప్
పెండింగ్ డీఏల మంజూరు
సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు
ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సమస్యల పరిష్కారం
బోధనేతర పనుల రద్దు
రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాల సమయానుసార చెల్లింపు
మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్య పరిష్కారం
ఈహెచ్ఎస్/మెడికల్ బిల్లుల చెల్లింపు
బదిలీలు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాలు తదితర అంశాలు

ఫ్యాప్టో సభ్యసంఘాలు, సంఘీభావ సంఘాలు ఉదయం 8:30 గంటలకు కార్యక్రమ స్థలానికి చేరుకుని నిరసనను విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణపై కర్నూలు నాల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

వైయస్ఆర్‌సీపీ మనోభావాల్ని దెబ్బతీసేలా.. మహిళలను కించపరిచేలా వార్త రాసిన రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్‌సీపీ నేతలు, మహిళలు ఫిర్యాదు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ:నాదీచీ ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్‌లో తేదీ 04.04.2026 న ప్రసారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర, దూషణాత్మక, అసత్య మరియు దురుద్దేశపూర్వక వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు ప్రసారం కాగా వాటిని యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల లో చూడడం ద్వారా నాకు తెలిసినది కావున సదరు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాలుగో పట్టణ పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని, పూర్తిగా ఆధారరహితమైన, అసత్యమైన మరియు దూషణాత్మక వ్యాఖ్యలు చేయబడ్డాయి. ఈ ప్రసారం బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా ఉండి, ప్రజల్లో తప్పుదారి పట్టించే విధంగా మరియు వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రూపొందించబడినదని స్పష్టంగా తెలుస్తుంది అని




తెలిపారు. అదే విధంగా అత్యంత అవమానకరమైన మరియు సామాజికంగా అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా వ్యక్తిగత గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగింది. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా, అసభ్యంగా మరియు అగౌరవకరంగా చూపించే విధంగా ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ మరియు తత్సంబధిత యాంకర్, దానికి అనుమతి ఇచ్చిన ఎడిటర్ మరియు మేనేజ్‌మెంట్ అందరూ ఈ నేరానికి బాధ్యులు. వారు తగిన పరిశీలన లేకుండా, ధృవీకరణ లేకుండా, ఉద్దేశపూర్వకంగా ఈ విధమైన దూషణాత్మక కంటెంట్‌ను ప్రసారం చేయడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించారు. ఇకపోతే, ఈ కార్యక్రమం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా విస్తృతంగా ప్రచారం కావడం వల్ల, ఈ దూషణాత్మక వ్యాఖ్యలు మరింత విస్తృతంగా ప్రజల్లో వ్యాప్తి చెందుతూ, ప్రజల మధ్య విభేదాలు మరియు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంది. మీరు ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని, పై పేర్కొన్న సెక్షన్ల కింద సంబంధిత యాంకర్, ఎడిటర్, మేనేజ్‌మెంట్ మరియు ఇతర బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుపుతూ. అలాగే, ఈ దూషణాత్మక కంటెంట్‌ను అన్ని వేదికల నుండి తొలగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మాజీ కార్పొరేటర్లు, మహిళా నేతలు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాంకో సిమెంట్ కాలుష్యంపై రైతుల ఆందోళన

### ఏప్రిల్ 10న ఫ్యాక్టరీ ముట్టడి హెచ్చరిక

**కొలిమిగుండ్ల ఏప్రిల్ 08 (రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ పరిశ్రమ వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుమ్ము, కాలుష్య వాయువుల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో ముప్పు వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఏప్రిల్ 10న రైతులతో కలిసి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మండలంలోని గ్రామాల్లో కరపత్రాల ద్వారా రైతులకు సమాచారం అందించగా, ఈ కార్యక్రమానికి విస్తృత మద్దతు లభించినట్లు తెలిపారు.

అయితే, కొలిమిగుండ్ల సీఐ 30 యాక్ట్ అమలు పేరుతో రైతులు, ప్రజాసంఘాల నాయకులను భయపెడుతూ నోటీసులు జారీ చేస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని మండిపడ్డారు.



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఆందోళనకు మద్దతుగా ఏప్రిల్ 10న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య హాజరవుతారని తెలిపారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినా రాంకో సిమెంట్ ఫ్యాక్టరీని ముట్టడించడం ఖాయమని రైతు సంఘం, కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు రైతు సంగం నాయకులు కే సుదర్శన్ జి లక్ష్మీనారాయణ ఏం మద్దిలేటి డి రామాంజనేయులు మండల నాయకులు ఆరు మల్లికార్జున డి బాలవృషిని బండి వెంకటేశ్వర్లు అవుకు సీపీఐ మండల నాయకులు చైతన్యకుమార్ పుల్లయ్య నాగం ఆంజనేయులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం నిర్వాసితులకు 40 ఏళ్ల నిరీక్షణ

# 98 జీఓ అమలు ఎప్పుడూ?

## ఇంటికో ఉద్యోగం హామీ కాగితాలకే పరిమితం - మళ్లీ రిలే దీక్షలతో ఉద్యమ బాటలో బాధితులు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 8)**
కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు దేశానికి నీరు, విద్యుత్ అందించిన గొప్ప ప్రాజెక్టుగా నిలిచినాడ దాని కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల జీవితాల్లో మాత్రం చీకట్లు ఇంకా తొలగలేదు. వారికి ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో జారీ చేసిన 98 జీఓకు 40 ఏళు పూర్తవుతున్నా, హామీలు అమలు కాకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. 1986 ఏప్రిల్ 15న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ "ఇంటికో ఉద్యోగం" కల్పిస్తామని ప్రకటిస్తూ 98 జీఓను విడుదల చేశారు. కానీ నాలుగు దశాబ్దాలు గడిచినా, వేలాది నిర్వాసితులు ఇంకా నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. 1960లో శంకుస్థాపన చేసి, 1980లో పూర్తయిన శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. అయితే ఈ అభివృద్ధి వెనుక కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, పగిద్యాల, కొత్తపల్లి మండలాలకు చెందిన 44 గ్రామాల ప్రజలు 10 వేల హెక్టార్ల భూమిని కోల్పోయి నిర్వాసితులయ్యారు. ప్రభుత్వ హామీ మేరకు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, అమలు మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో తొలి విడతలో 962 మందికి మాత్రమే






అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు లభించాయి. ప్రస్తుతం వారి వేతనాలు పెరిగినా, మిగిలిన వారికి అవకాశాలు దక్కలేదు. రెండో విడతలో అర్హులుగా గుర్తించిన వందలాది మంది ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. కొందరు మరణించగా, మరికొందరు వయస్సు మించిపోయే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఉద్యోగాల కోసం నిర్వాసితులు 1984 నుంచే పోరాటం కొనసాగిస్తున్నారు. 2004లో అమరణ దీక్షలు, 2019లో 102 రోజుల రిలే దీక్షలు చేపట్టినా ఫలితం కనిపించలేదు. ఎన్నికల సమయంలో పలువురు నాయకులు హామీలు ఇచ్చినా, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని బాధితులు ఆరోపిస్తున్నారు.
ప్రస్తుతం నందికొట్కూరులో నిర్వాసితులు మళ్లీ రిలే దీక్షలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన స్పందన లేకపోవడం నిరాశ కలిగిస్తోంది. నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న ఈ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందో అన్న ఆశతో నిర్వాసితులు మరోసారి ఉద్యమ బాట పట్టారు

# అమ్మ రోజా గీత దాటుతున్నావ్ ,నోరు అదుపులో పెట్టుకో

## పులేల రమేష్ బాబు.

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 8 రిపబ్లిక్ న్యూస్.**
మాజీమంత్రి వైఎస్ఆర్సిపి నాయకురాలు రోజా గీత దాటి మాట్లాడుతున్నావ్ నోరు అదుపులో పెట్టుకో లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని తెలుగుదేశం పార్టీ నాయకుడు రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు రోజా పై తీవ్ర విమర్శలు చేశారు, రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయనఅన్నారు, రోజా నోటికి అడ్డు అదుపు లేదు ఇష్టం వచ్చినట్లు మా నాయకులను మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు,
ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ ఫోటోలను తగలబెట్టడం కాదు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఫోటోలను తగలబెట్టండి నీకు దమ్ము ధైర్యం ఉంటే, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించినందుకు,రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు, రాష్ట్రాన్ని దివాలా తీయించి నందుకు, ఆయన చేసిన తప్పులతడక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీయించాడు అందుకే ఆయన ఫోటోలు తగలబెట్టండి మా నాయకుల జోలికి రావద్దు వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఖబర్దార్, అని హెచ్చరించారు, నీ ఉనికిని కాపాడుకోవడానికి మీ నాయకుని దృష్టిలో మెప్పు పొందడానికి మా పార్టీ నాయకుల మీద వారి ఫ్యామిలీల మీద గీత దాటి నోరు జారి మాట్లాడుతున్నావు మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది మహిళలు ఎన్నో రకాలుగా నష్టపోయారని దగపడ్డారని
2020 లో దళిత మహిళ డాక్టర్ అనితారాణిని అసభ్య పదజాలంతో దూషించినప్పుడు ఎక్కడికి వెళ్లావు అప్పుడు ఎక్కడ పోయింది నీ నోరు,



రాజమండ్రిలో పదవ తరగతి చదువుతున్న బాలికపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు వైకాపా గుండాలు, అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసానికి కూత వేటు దూరంలో దళిత యువతపై గ్యాంగ్ రేప్ మీ కార్యకర్తలే స్పందించలేదు, అనుష నెల్లూరు ఉదయగిరి కి చెందిన మహిళ 2019లో అత్యాచారం చేయబడింది ఆమెకు దిక్కు లేకుండా పోయింది, 2020లో అప్పటి సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మ పై అత్యాచారం, హత్య స్పందించే నాథుడే లేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దర్శనమిస్తాయి కానీ మీకు అవి కనిపించవు కళ్ళుండి చూడలేని కబోదులు మీరు, అసెంబ్లీలో సాక్షాత్తు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పై దారుణంగా నిందలు, వేయడం ఎంత ఘోరం కౌరవసభలో జరిగినట్లుగా వైసీపీ నాయకులంతా ప్రవర్తించారు ఎక్కడ మానవతా దృక్పథం,బాధపడినట్టుగా, పశ్చాత్తాపం పడినట్టుగాని మచ్చుకైనా కనిపించలేదు,ఇది సరికాదు అని చెప్పినటువంటి నాథుడే లేడు, కారణం లేకపోయినా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి, లోకేష్ బాబు సతీమణి, పవన్ కళ్యాణ్ సతీమణి, మంత్రులు,ఎమ్మెల్యేలు భార్యల కుటుంబాలు అందరినీ విమర్శించడం వాళ్లు ఇతరుల చేత మాట్లాడిస్తూ ఉన్నారని చెప్పడం ఎంత హాస్యాస్పదం మీలాగున నీచమైన బుద్ధి మా నాయకులకు మాకుఎవరికి లేదు, ఇలా చేశారని ఎక్కడైనా నిరూపించగలరా అని తీవ్రంగా విమర్శించారు, నిష్కారణంగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని, నాయకులను గాని ఆధారాలు లేకుండా ఏది పడితే అది మాట్లాడడం గానీ చేసినట్లయితే సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు జగన్మోహన్ రెడ్డి ఇంటికి రెండు కిలోమీటర్ల దూరంలో ఒక మహిళను మానభంగం చేశారు, 2019 నెల్లూరు జిల్లాలో అనుష్క అనే మహిళను మానభంగం చేసి చంపారు, 2020 లో పులివెందుల నందు సొంత నియోజకవర్గంలోనే నాగమణి ని కిరాతకంగా చంపారు, ఆనాడు ఏ ఒక్కరు కూడా స్పందించలేదు కనీసం సానుభూతి చూపించలేదు,ఇప్పుడు లేని విషయాలను కల్పితం చేస్తున్నారు, చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి, పవన్ కళ్యాణ్ సతీమణి, నారా లోకేష్ సతీమణి తక్కిన మంత్రులు ఎమ్మెల్యేల భార్యలు పట్టుబట్టి వైసీపీలోని సహోదరులను ద్వేషించాల్సిన అవసరం లేదు ఒకరి చేత అలా చేయించాల్సిన స్థితికి వాళ్లు దిగజారలేదు ఇది మీ అలవాటు రోడ్లపై రావడం సినిమాలో నటించిన ప్రజల సానుభూతి పొందే దానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు చేసే పని ఎక్కడా కూడా న్యాయంగా ధర్మంగా అనిపించలేదు దీనివలన మరింత మీకు చెడ్డ పేరు తప్ప ఎవరు గాని మీరు చేసే పనిని సమర్థించరు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఇలాంటి కుయుక్తులు మాని రాష్ట్రానికి ఏది ప్రయోజనమో, ప్రభుత్వం ఏమి చేయలేదు ఏమి చేయాలో అనేదానిమీద మీ దృష్టి పెడితే బాగుంటుంది అలా కాకుండా ఇలాంటి చిల్లర చేస్తాలు చేస్తే మీకు తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఉంటుందని రమేష్ బాబు అన్నారు

# ఘనంగా మదర్ మిల్క్ బ్యాంక్ వార్షికోత్సవం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగ్గుపాటి,**
**ఎంపీ అంబికా, సీఎస్ఆర్ ఫండ్స్ దాతలు**
**పాలు దానం చేస్తున్న మాతృమూర్తులకు పాదాభివందనాలు : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**కోట్లు విలువ చేసే వైద్యం కంటే తల్లిపాలు గొప్పవి: ఎంపీ అంబికా**

**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
ఎంతో మంది పిల్లల్ని కాపాడుతూ తల్లిపాలు దానం చేస్తున్న ప్రతి మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్నట్లు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సిఎస్ఆర్ ఫండ్స్ దాతలు, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా మదర్ మిల్క్ బ్యాంకును ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలించారు. అక్కడ పాలు దానం చేస్తున్న మహిళలకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఏడాదిలోనే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినందుకు అక్కడ సిబ్బందిని, వైద్యుల్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు.

**ఏడాదిలో 480 లీటర్లు 4 వేల మంది పిల్లలకి అందింపు**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ఫండ్స్ తో



ఈ మదర్ బ్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇది మూడవ మదర్ మిల్క్ అని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 480 లీటర్లు సేకరించడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాకుండా 4వేల మంది పిల్లలకి అందించారన్నారు. ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడారన్నారు. దీని వలన పిల్లల మరణాలు కూడా తగ్గినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నలుగురికి జన్మనిచ్చిన ఓ మహిళ 5వ కాన్పులో చనిపోయారన్నారు. ఆ బిడ్డ కేవలం 500 గ్రాములు ఉంటే.. ఆ చిన్నారికి ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇచ్చి కాపాడారన్నారు. ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా ఇక్కడి నుంచి తల్లిపాలు దానం చేస్తున్నట్లు చెప్పారు. ఇలా తల్లిపాలు దానం చేసే ప్రతి మహిళకు ఏమిచ్చినా.. రుణం తీర్చుకోలేమని ఇది ఇలాంటి అవకాశం రావడం వారికి కూడా పూర్వజన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు. మదర్ మిల్క్ బ్యాంక్ తరహాలోనే బ్లడ్ బ్యాంక్ ను కూడా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. వాటిని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.



**కోట్లు విలువ చేసే మందుల కంటే.. తల్లిపాలే దివ్యఔషదం**
ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల కంటే శ్రేయస్కరం మరొకటి లేదన్నారు. కోట్లు విలువ చేసే మందుల కంటే.. తల్లిపాలే దివ్యఔషదం అని అభిప్రాయపడ్డారు. దివ్య ఔషదం లాంటి తల్లిపాల లోటును తీర్చేందుకు ఏడాది క్రితం ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జాస్ పరిశ్రమ వారు రూ. 50 లక్షలు, ఇతర సిఎస్ఆర్ ఫండ్స్ తో పాటు తాను కూడా రూ. 10 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో మూడవ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటైన ఈ కేంద్రం తొలి ఏడాదిలోనే అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఎంతోమంది మహిళలు మంచి మనసుతో పాలు దానం చేస్తున్నారన్నారు. ఒక మహిళ 35 లీటర్లు పాలించారంటే ఎంతమందికి ప్రాణం పోశారో ఒకసారి అర్థం చేసుకోవచ్చన్నారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది మహిళలు పాలు దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ కేంద్రం గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని మరికొంత మంది చిన్నారులకు ఈ

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ ఏప్రిల్ 08 : ( రిపబ్లిక్ న్యూస్)లి**



గుంతకల్లు పట్టణం ఎంపీడీవో కార్యాలయం లో మూడు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగియడంతో అధికారులకు మండలాలలో ఉన్న ఏ ఒక్క చిన్న సమస్య మీ దృష్టికి వచ్చిన వెంటనే మీరు స్పందించి ఆ సమస్యను పరిష్కరించి విధంగా చేయాలని అధికారులకు తెలియజేశారు అలాగే వేసవికాలం ఎక్కువ ఉండడంతో ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య రాకుండా చూసుకోవాలని తెలియజేశారు అలాగే మండల అధికారులు మాట్లాడుతూ మా దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే మేము స్పందించి పరిష్కరించే విధంగా చేస్తామని తెలియజేశారు మూడు మండలాల నుంచి ఒక్క చిన్న నాయకులు కార్యకర్త వచ్చినా వారి సమస్యలు పరిష్కరించేలాగా చూస్తామని తెలియజేశారు పరిష్కారం కానీ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గుంతకల్, గుత్తి,పామిడి, అధికారులు పాల్గొన్నారు

# ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు పదోన్నతి

## జిల్లా ఎస్పీ కి జి.పో.అ. సంఘం కృతజ్ఞతలు



**అనంతపురం క్రైమ్, ఏప్రిల్ 08,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఆరుగురు 2000 బ్యాచ్ కాగా, ఇంకొకరు 2009 బ్యాచ్ కు చెందిన వారు. పదోన్నతి పొందిన ఏడుగురు బుధవారం జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ కి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, లక్ష్మీనారాయణలు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు తదితరులు ఉన్నారు.

# సేవా స్ఫూర్తితో..

## పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం



**అనంతపురం ఆధ్యాత్మికం, ఏప్రిల్ 08, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 70వ సర్వసభ్య సమావేశం బుధవారం నగరంలోని యేసు కృపా మందిరంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెడ్డి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి. మార్క్ ప్రార్థనతో ఆరంభమైంది.
దైవసేవకులు స్తోత్ర గీతాలతో దేవుని మహిమను గానించారు. యేసు కృపా మందిరం పాస్టర్ నవీన్ కుమార్ ఆరాధనను నిర్వహించారు. ముఖ్య ప్రసంగకర్తగా పాల్గొన్న పాస్టర్ శ్యామ్ గిడ్డి (డైరెక్టర్, యేసయ్య నిత్య రక్షణ పరిచర్యలు; ప్రిన్సిపాల్, ఇటర్నిటీ ఇవాంజెలికల్ బైబిల్ స్కూల్, హిందూపురం) విశ్వాసుల పిలుపు, బాధ్యత, సేవామహత్యపై స్ఫూర్తిదాయకంగా బోధించారు. దేవుని పిలుపును అర్థం చేసుకున్నవారు అధికారంతో జీవించగలరని పేర్కొన్నారు.

**పాస్టర్స్ అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత**

ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు విస్తృతంగా పాల్గొన్నారు. ముఖ్యంగా వైస్ ప్రెసిడెంట్ పి. మార్క్, సెక్రటరీ జి.ఆర్. ఆనంద్, జాయింట్ సెక్రటరీ వి. మనష్షే, ట్రెజరర్ కె. జీవన్



బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు జాషువా జహంగీర్, శాంత వర్ధన్, లాబాన్, విజయ్ సింహ తదితరులు హాజరయ్యారు. గౌరవ సలహాదారులుగా శ్యాంసన్ నాయక్, చెల్లా కిషోర్, గిడియోన్, వై.పీ. బాబు, ప్రకాష్ ఎల్లనూరు, సరళా చంద్రశేఖర్ పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టి, వేపలపర్తి గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో మృతి చెందిన పాస్టర్ దేవరాజు కుటుంబానికి రూ.26,950 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పంపనూరులో సేవలందిస్తున్న పాస్టర్ ఇస్సాకు సతీమణి వైద్య చికిత్స కోసం రూ.3,615 అందించారు. అంతర్జాతీయ త్రోబాల్ క్రీడాకారుడు దూలం రంజిత్ కుమార్‌ను రూ.1,000 ప్రోత్సాహక బహుమతి, శాలువా, మూమెంటోతో సత్కరించారు. పాస్టర్ గిడియోన్, పాస్టర్ ప్రకాష్ ఎల్లనూరు ప్రార్థనలు చేయగా, పాస్టర్ శ్యాంసన్ నాయక్ ఆశీర్వాద ప్రార్థన చేశారు. అనంతరం అతిథులను శాలువాలతో సన్మానించి, ప్రేమ విందుతో కార్యక్రమాన్ని ముగించారు.

ప్రజా రిపబ్లిక్



# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

**ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల



విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించ డమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది. డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా అలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి

**హైదరాబాద్,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల



వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహవీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

### గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్ -ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు

**హైదరాబాద్,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు



30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

## పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

### యువతిపై ట్రైనీ ఇన్‌స్టక్టర్ పలుమార్లు అఘాయిత్యం -ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై ట్రైనీ ఇన్ స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సంస్థలో శిక్షణ ఇన్స్ట్రక్టర్ గా పని చేస్తున్న కేరళకు చెందిన నసిముద్దీన్ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు . ఈ కేసులో నసీముద్దీన్ కు సహకరించిన దమ్మాయిగూడ కు చెందిన మరొక శిక్షణ ఇచ్చే ఇన్స్ట్రక్టర్ సల్మాన్. యువతి పై అత్యాచారం జరిపి వీడియోలు ఫోటోలు తీసుకుని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు



నసీముద్దీన్. ట్రైనింగ్ కోసం వచ్చిన యువతిని మాయ మాటలతో లొంగ దీసుకున్న ట్రైనర్ నసిముద్దీన్. పలు మార్లు వేధింపులకు పాల్పడడంతో యువతి ట్రైనింగ్ ఆపేసింది. 2025 అత్యాచారం జరిగిన ప్రాంతం బేగంపేట పరిధిలో ఉండడం తో బేగంపేట పోలీస్ లకు ఫిర్యాదు చేసింది. జనవరి 2025 నుండి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్లు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన బేగంపేట పోలీసులు నసీముద్దీన్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

## కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

### ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**

ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనులు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

## యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

### భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్**




ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

# పవన్ శిఖరంలా కనిపించారు

## కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు.

ఎక్స్ వేదికగా బాబీ స్పందిస్తూ... "ఆయన్ని కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం... గతంలో ఆయనతో పనిచేసిన టైములో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్ళేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఋషిలా కనిపించారు... రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూశాం... కానీ అన్ని సౌకర్యాలని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు.

అక్కడ ఉన్నంత సేపు ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను. చివరగా ఒక్క మాట చెబుతున్నాను... జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం. జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను" అని ప్రశంసించారు.





# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది

## : కృతి శెట్టి

'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (ఎల్.ఐ.కె) సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి.


కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది.

ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.



# 'రాకా'గా అల్లు అర్జున్..

## ఫస్ట్ లుక్‌తో ఫ్యాన్స్‌కు బర్త్ డే ట్రీట్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. ఆయన, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రానికి 'రాకా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పటివరకు ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ, చిత్ర యూనిట్ అధికారికంగా ఈ ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ గతంలో ఎన్నడూ కనపడని అనూహ్యమైన రూపంలో దర్శనమిచ్చారు. గుండుతో, ఒంటిపై ప్రత్యేకమైన గుర్తులు, చెవిపోగులతో భిన్నంగా కనిపిస్తున్నారు. ఓ క్రూర మృగం లాంటి చేయి ఆయన ముఖాన్ని కప్పి ఉంచడం సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇది ఒక వింత జంతువు లేదా హైబ్రిడ్ జీవిని పోలి ఉండటంతో కథపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ చిత్రంగా దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి సాంకేతిక నిపుణులు విజువల్ ఎఫెక్ట్స్ కోసం పనిచేయనున్నారని సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణే కథానాయికగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రమ్యకృష్ణ వంటి భారీ తారాగణం కూడా భాగం కానున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక 'రాకా' అనే పదానికి రాక్షస శక్తి లేదా క్రూరత్వం అనే అర్థాలు ఉండటంతో, బన్నీ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారా? లేక ఇది ఏదైనా సోషియో-ఫాంటసీ కథాంశమా? అని అభిమానులు, నెటిజన్లు అంచనాలు వేస్తున్నారు. దర్శకుడు అట్లీ చివరి నిమిషం వరకు టైటిల్‌ను గోప్యంగా ఉంచి, నేరుగా పుట్టినరోజున ప్రకటించడంతో ఈ ప్రాజెక్ట్‌పై హైప్ మరింత పెరిగింది.

# నేను అంత తక్కువ వాడినా అనిపించింది

## : హీరో శర్వానంద్ ఆవేదన

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన దశ గురించి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదం, ఆ తర్వాత ఎదుర్కొన్న ఒంటరితనం తనను ఎంతగానో కలిచివేసిందని ఆయన వెల్లడించారు.

'జాను' సినిమా షూటింగ్ సమయంలో థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ శిక్షణ తీసుకుంటుండగా శర్వానంద్‌కు ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన భుజం ఎముక విరిగిపోయింది. దీని కోసం అత్యంత క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీని గురించి శర్వానంద్ మాట్లాడుతూ... సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసం చేసినా, పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడం తనను బాధించిందని శర్వానంద్ అన్నారు. "పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది. కానీ నేను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించలేదు. నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా అనిపించింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఎదురైన పరిస్థితి తనను మానసికంగా కుంగదీసిందని, తన కష్టానికి తగిన గుర్తింపు లభించలేదనే బాధ ఇప్పటికీ ఉండిపోయిందని పేర్కొన్నారు. శర్వానంద్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన పడిన కష్టాన్ని గుర్తించిన నెటిజన్లు, అభిమానులు శర్వానంద్‌కు మద్దతుగా నిలుస్తున్నారు.


# నాని కెరీర్‌లోనే ఫాస్టెస్ట్ హిట్..

# ఆయా షేర్ హిస్టరీ!

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా సినిమా ది ప్యారడైజ్ మరోసారి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ పాట 100 మిలియన్ వ్యూస్‌ను అత్యంత వేగంగా చేరుకోవడం ద్వారా నాని కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలిచింది.


గతంలో నాని సినిమాలకు వచ్చిన సాంగ్స్ కంటే ఈ సాంగ్ అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించడం విశేషం. మాస్ లో పెరిగిన నాని ఇమేజ్ ఈ సాంగ్ లో నాని కనిపించిన రగ్గడ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జడల్ అనే పాత్రలో ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎనర్జిటిక్ డాన్స్ మూమెంట్స్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, నాని మాస్ ఇమేజ్ మరింతగా బలపడిందని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా యూత్ లో ఈ సాంగ్ భారీగా వైరల్ అవుతూ రీల్స్ రూపంలో ట్రెండ్ అవుతోంది.

సక్సెస్ ఫార్ములాగా నాని- అనిరుధ్ కాంబో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ మరోసారి ఈ సాంగ్ తో తన మ్యాజిక్‌ను చూపించారు. గతంలో అతను అందించిన హిట్ సాంగ్స్ సరసన ఆయా షేర్ కూడా నిలిచిపోయేలా ఉంది. ఈ సాంగ్ బీట్, ఎనర్జీ, మరియు మాస్ ఫీలింగ్ ప్రేక్షకులను థియేటర్లలో ఉర్రూతలూగించేలా ఉండబోతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. నాని- అనిరుధ్ కాంబినేషన్ లో ఇప్పటికే పలు హిట్ సాంగ్స్ రాగా, ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్ సక్సెస్ ఫార్ములాగా మారిందని ఆయా షేర్ సాంగ్ ప్రూవ్ చేసింది




# వాటికి దూరంగా ఉండండి

## : యువతకు రజనీకాంత్ కీలక సూచన



సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు.

సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.

## జాతీయ రహదారి భూ సమస్యలు పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 08, ఉమ్మడి అనంతపురం జిల్లా**
జాతీయ రహదారి 544డి పరిధిలో నెలకొన్న అన్ని రకాల భూసమస్యలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని సోములదొడ్డి నుంచి తాడిపత్రి పరిధిలోని బుగ్గ వరకు ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఆయా మండలాల అధికారులు, రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం, సింగనమల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల పరిధిలో ఎక్కడెక్కడ భూ సమస్యలు ఉన్నాయి, ఎలాంటి సమస్యలు ఉన్నాయి, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి సమగ్ర పరిశీలన చేశారు.

**రైతులకు త్వరలోనే పరిహారం అందనుంది**
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పరిధిలో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అవార్డులను పాస్ చేయడం జరగగా, తొందర్లోనే పరిహారం వస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్, తహసీల్దార్లు శ్రీధర్ మూర్తి, శేషారెడ్డి, సోమశేఖర్, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

### నంద్యాలలో 1.86 లక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం -భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ కీలక సూచనలు

### మార్కుల కేటాయింపులో అత్యంత జాగ్రత్త అవసరం: కలెక్టర్ ఆదేశాలు







**నంద్యాల, బ్యూరో ఏప్రిల్ 08 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగనుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ వివరించారు. సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు.

## మిడుతూరు తహసీల్దార్ కార్యాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ


**రీ-సర్వే పనులపై కలెక్టర్ సమీక్ష**

**పీజీఆర్ఎస్ ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు**

**కార్యాలయాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**








**నంద్యాల, బ్యూరోఏప్రిల్ 08 (రిపబ్లిక్ న్యూస్):**
మిడుతూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఫేజ్-3, ఫేజ్-4 కింద ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయిందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రీ-సర్వే పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని గ్రామ ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్, సంబంధిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## జిల్లా ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడం కు సహకరించండి.

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.



**కర్నూలు ఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్** జిల్లా ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) తయారు చేసేందుకు సమాచారం అందించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఆర్థిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంపై సంబంధిత శాఖల అధికారులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక తయారు చేయటానికి పారిశ్రామిక వాడల లేఅవుట్ లు, జిల్లా ఇండస్ట్రియల్ జోన్ వివరాలు, క్లస్టర్ల సరిహద్దులు, సెమీ కండక్టర్, డ్రోన్ పరిశ్రమల మరియు ఇతర పరిశ్రమల స్థాపన వివరాలు, పరిశ్రమల కొరకు ప్రైవేటు మరియు ప్రభుత్వ భూముల వినియోగం వివరాలు, పరిశ్రమలకు అందించనున్న కరెంటు సౌకర్యం - వివిధ పద్ధతుల ద్వారా ఉత్పత్తి వాటి వివరాలు, జిల్లాలో నీటి లభ్యత పరిశ్రమలకు అందించే వాటా , జిల్లాలో ఉన్న నేషనల్ హైవేస్ మరియు ఇతర మార్గాల వివరాలు క్రొత్తగా ఏర్పాటు చేస్తున్న రోడ్ల వివరాలు, రాష్ట్రంలో జిల్లాలో ఉన్న నదుల, చెరువుల వివరాలు సంభవించే వరదల వివరాలు , వాతావరణ పరిస్థితులు మరియు కాలుష్య నివారణ కు తీసుకుంటున్న చర్యలు తదితర వివరాలు అందించవలసిందిగా అధికారులను కోరారు. ఈ సమావేశంలో అధికారులు జి ఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్ , ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి , ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, ఎస్ ఈ ( ట్రాన్స్కో ప్రాజెక్ట్స్ )బాబు రాజేంద్ర, ఎస్ ఈ ఆపరేషన్ వెంకటేశ్వర్లు , ఎస్ ఈ ఇరిగేషన్ బాలచంద్రారెడ్డి , కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ , పొల్యూషన్ కంట్రోల్ ఈ ఈ కిషోర్ రెడ్డి, సి పి ఓ భారతి, ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ దీప్తి , కు డా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్ కుమార్ , అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సతీష్ రెడ్డి , జెడ్ ఎం మధుసూదన్ మొదలగువారు పాల్గొన్నారు.

# 2047 లక్ష్యాలకు దిశానిర్దేశం

### : వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాధనకు అధికారులు కృషి చేయాలి

### కేంద్ర పథకాల అమలుపై సమీక్షలో 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ కీలక సూచనలు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 8)**
2047 నాటికి భారతదేశాన్ని "వికసిత్ భారత్"గా, ఆంధ్రప్రదేశ్‌ను "స్వర్ణాంధ్ర"గా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.
బుధవారం కర్నూలు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా నిలవాలని, ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర విజన్ సాధనలో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు.

**పరిపాలనలో కీలక మార్పులు**
గత సమీక్ష సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం స్పందించి, 20192024 మధ్య మున్సిపల్ కార్పొరేషన్ నిధులను సిఎఫ్ఎంఎస్ నుండి మళ్లించకుండా నేరుగా వినియోగించుకునేలా నిర్ణయం తీసుకోవడం వల్ల మున్సిపాల్టీల్లో సమస్యలు తగ్గాయని తెలిపారు.

**చేనేత కార్మికుల సంక్షేమంపై దృష్టి**
కోడుమూరు చేనేత కార్మికులకు జిఐ ట్యాగ్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మాస్టర్ వీవర్స్‌కు ఎస్ హెచ్జి మోడల్‌లో గ్రూపులు ఏర్పాటు చేసి ఆర్థిక సాయం అందిస్తే వారి జీవనోపాధి మెరుగుపడుతుందని సూచించారు.
చేనేత కార్మికుల్లో ఆరోగ్య సమస్యలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి 3 లేదా 6 నెలలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, నివారణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**జల్ జీవన్ మిషన్ అమలులో లోపాలు**
201924 మధ్య జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రంలో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కనెక్షన్లు గణనీయంగా పెరిగినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధి చాలా తక్కువగా ఉందని వివరించారు.
తాజాగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదిక సమర్పించడంతో కేంద్రం జల్ జీవన్ మిషన్ బడ్జెట్‌ను ₹3.75 లక్షల కోట్ల నుంచి ₹8.60 లక్షల కోట్లకు పెంచిందని తెలిపారు. దీని ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యం చేరువవుతుందని చెప్పారు.

**ఉపాధి హామీ, సాంకేతిక సంస్కరణలు**
ఉపాధి హామీ పథకంలో నూతన మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జియో-ట్యాగింగ్, ఆన్‌లైన్ ట్రాకింగ్ వంటి సాంకేతికతలతో నిధుల దుర్వినియోగాన్ని అరికడుతున్నారని చెప్పారు. పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచడం, వ్యవసాయ పనులకు 60 రోజులు కేటాయించడం రైతులకు మేలు చేస్తుందని తెలిపారు.

**సౌరశక్తి, గృహాల పంపిణీపై సూచనలు**
పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ఎస్సీ, ఎస్టి లకు ఉచితంగా, బిసి లకు సబ్సిడీతో సౌరశక్తి అందించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**ఆరోగ్యమే అభివృద్ధికి పునాది**
ఆరోగ్యవంతమైన మానవ వనరులే స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మూలస్తంభమని లంకా దినకర్ పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

## మంత్రి పేరో, మా ఫోటోలో చూపిస్తే నమ్మకండి.

**ఉద్యోగాల పేరుతో ప్రలోభ పెడితే పోలీసులకు పట్టించండి.**

**కోర్టు ఉద్యోగాల నియామకాల్లో పైరవీలకు తావులేదు.**

**కోర్టు ఉద్యోగాల పేరుతో ఎవరైనా మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు.**

**నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హెచ్చరిక.**



**నంద్యాలఏప్రిల్ 08 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు, బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 96 నూతన కోర్టులను మంజూరు చేశారని . ఇందులో భాగంగా నంద్యాల జిల్లాకు 4 కోర్టులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కోర్టుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1734 పోస్టులను ప్రభుత్వం విడుదల చేసిందని . ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, ప్రభుత్వ నియమ నిబంధనలు మరియు రోస్టర్ విధానం అనుసరించి అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాల పేరుతో కొందరు మధ్యవర్తులు లేదా దళారులు అమాయక యువతను మోసం చేసే అవకాశం ఉందని . మంత్రి ఫరూక్ గారి పేరు గాని, నా పేరు (ఫిరోజ్), ఫయాజ్ లేదా మా కుటుంబ సభ్యుల పేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మకండి. మాతో దిగిన ఫోటోలను చూపించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే ప్రలోభాలకు గురికావద్దు అని ఫిరోజ్ స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినా లేదా ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. తప్పుడు మార్గాల్లో ఉద్యోగాలు వస్తాయని ఆశపడి నిరుద్యోగులు తమ జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com